

దేహదారుఢ్య పరీక్షలు పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు :పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు జరిగే దేహ ధారుడ్య పరీక్షలను గురువారం గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి పరిశీలించారు. మెయిన్ గేట్ ప్రవేశం దగ్గర నుంచి డాక్యుమెంట్ వెరిఫికేషన్, బయో మెట్రిక్, ఫిజికల్ మెజర్మెంట్ టెస్ట్ తదితర అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎస్పి జి.కష్ణకాంత్, అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య , అడిషనల్ యస్.పి.(ఏఆర్) మునిరాజ , యస్.బి. డిఎస్పి శ్రీనివాసరావు, టౌన్ డిఎస్పి శ్రీనివాస రెడ్డి, రూరల్ డిఎస్పి గట్టమనేని శ్రీనివాసరావు,డిటిసి డిఎస్పి గిరిధర్ రావు, ఏఆర్ డిఎస్పి చంద్ర మోహన్ ఉన్నారు.

గోపాల మిత్రలకు పని భద్రత కల్పించాలి : సిఐటియు

ప్రజాశక్తి-నెల్లూరు

గడిచిన పాతికేళ్లుగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులు పాడి పరిశ్రామిభివృద్ధికి తోడ్పడుతూ ప్రభుత్వ పథకాలు సకాలంలో అందజేసేందుకు కృషి చేస్తున్న గోపాల మిత్రులను ప్రభుత్వం గౌరవవేతనం పేరుతో శ్రమ దోపిడికి గురిచేస్తుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అజయ్‌కుమార్ విమర్శించారు. గురువారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో గోపాల్ మిత్ర సంఘం ప్రథమ మహాసభను నిర్వహించారు. ఈ మహాసభకు కె.శ్రీనివాసులు అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అజయ్‌కుమార్ హాజరై మాట్లాడారు. ఇప్పటికైనా ప్రభుత్వం వాళ్లకి పని భద్రత కల్పించి కనీస వేతన ఇవ్వాలని అందజేయాలన్నారు. గోపాల మిత్ర సంఘం గౌరవాధ్యక్షురాలు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ గోపాల మిత్ర కార్మికులకు ప్రభుత్వం అందజేస్తున్న గౌరవ వేతనంతో వారి కుటుంబ పోషణ కష్టమౌతుందన్నారు. ప్రభుత్వం స్పందించి గోపాల మిత్రులకు చేసిన హామీలు అమలు చేయాలి కోరారు. అనంతరం గోపాలమిత్రుల సంఘం నూతన కమిటీని 13 మందితో ప్రకటించారు. అధ్యక్షులుగా కే శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా జి నర్సయ్య ,ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ ప్రసాద్, సహాయ కార్యదర్శిగా డి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా షేక్ యాసిన్, కార్యదర్శి వర్గాన్ని ఎంపిక చేశారు. కె శ్రీనివాసులు జి నర్సయ్య కష్ణ ప్రసాద్ షేక్ అహ్మద్ బాషా కె రవికుమార్ ఎస్ మోహన్ రావు షేక్ సలాం ఆనందరావు డి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్‌కుమార్

పోర్టులో కంటి వైద్య శిబిరం

తోటపల్లిగూడూరు :అదాని కృష్ణపట్నం పోర్టు లాజిస్టిక్స్ వర్క్ షాప్, వేర్‌హౌ స్ ఆఫీస్, ఎ స్ఎస్ 2 బిల్డింగ్‌లో గురువారం వరకు 3 రోజుల పాటు కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఉద్యోగుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు పోర్టుకు సంబంధించిన నిబద్ధతను కష్ణపట్నం పోర్టు జగదీష్ పటేల్ పునరుద్ఘాటించారు. ఈ శిబిరంలో 422 మంది ఉద్యోగులకు కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

ఉద్యోగోన్నతి పత్రాలు అందజేత

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో పనిచేస్తున్న వివిధ క్యాడర్లలో 11 మంది పంచాయతీరాజ్ ఉద్యోగులకు ఉద్యో గోన్నతులు లభించింది. గురువారం జడ్‌పి కార్యా లయంలో ఉద్యోగోన్నతులు పొందిన వారికి ఉత్తర్వులను జడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మ అందజేశారు. సిహెచ్ పద్మజ సీనియర్ సహాయకులు మండల ప్రజా పరిషత్ జలదంకి నుండి మండల ప్రజా పరిషత్ ఉదయగిరికి పరిపాలన అధికారిగా నియమించారు. ఐ నరేష్ బాబు జూనియర్ సహాయకులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడమనూరు నుండి మండల ప్రజా పరిషత్ కోటకి సీనియర్ సహాయకులు ఉద్యోగోన్నతి కల్పించారు.

పత్రాలు అందజేస్తున్న జెడ్‌పి ఛైర్‌పర్సన్ అరుణమ్మ

దళితులపై దాడిచేసినవారిని శిక్షించాలి

ప్రజాశక్తి -సైదాపురం : మండలంలోని జోగిపల్లిలో దళితులకు ఇచ్చిన అసైన్‌మెంట్ భూములను ఆక్రమించాలనే కుట్రతో కక్ష కట్టి వారి పై దాడి చేసిన భూస్వాముల చర్యలు తీసుకోవాలని, జోగిపల్లి గ్రామ విఆర్ఓను విధుల నుంచి తప్పించాలని రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో నిరసన చేపట్టారు. తహశీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందజేశారు ఆ సంఘం అధ్యక్షులు డిపి పోలయ్య, జిల్లా కార్యదర్శి రమేష్ ,జిల్లా రైతు కూలి సంఘం కార్యదర్శి అంకయ్య, నాయకులు వెంకటయ్య, మమతా, రమణమ్మ, యశోదమ్మా,శారదా పాల్గొన్నారు.

మాజీ సిఎం జగన్‌ను కలిసిన శంకరయ్య గౌడ్

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :తోటపల్లిగూడూరు మండల వైసిపి కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ మాజీ ముఖ్యమంత్రి వై ఎస్. జగన్మోహన్ రెడ్డిని కలిశా రు. నెల్లూరు జిల్లా వైసిపి ముఖ్య నాయకులతో జగన్మోహన్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా శంకరయ్య గౌడ్ మాజీ సీఎంను కలిశారు. వచ్చేది వైసిపి ప్రభుత్వమేనని, నాయకులు ఎటువంటి హైరానా పడొద్దని జగన్మోహన్ రెడ్డి భరోసా ఇచ్చినట్లు శంకరయ్య గౌడ్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కాకముందే తాము ఏమి కోల్పోయామో ప్రజలకు అర్థం అయ్యిందన్న అభిప్రా యాన్ని ఆయన వ్యక్తం చేసినట్లు శంకరయ్య గౌడ్ తెలిపారు.

పలు చోట్ల పొలం పిలుస్తోంది..

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :మండలంలోని చిమిడిదిపాడు, పూరు రైతు సేవా కేంద్రాల పరిదిలోని గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది, పొలంబడి కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. బి. రవికుమార్ రైతులకు పలు సూచనలుచేశాఉ. ముఖ్య అతిధిగా సహాయ వ్యవసాయ సంచాలకులు అనసూయ, చిమిడితిపాడు , గ్రామ ఉద్యాన సహాయకులు స్వర్ణ , గ్రామ వ్యవసాయ సహాయకులు ఉన్నారు.

తోటపల్లిగూడూరు : మండలంలోని పాపిరెడ్డి పాలెంలో వ్యవసాయ శాఖ అధికారి వివి శిరీష రాణి ఆధ్వర్యంలో గురువారం పొలంబడి జరిగింది. ఇందుకూరుపేట వ్యవ సాయ సహాయ సంచాలకులు శ్రీ ఎ రాజ్ కుమార్ పాల్గొన్నారు.జిఎపి పొలంబడిలో రైతులకు అధిక రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని సూచించారు.

షాపు ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు :పట్టణంలోని మునిసిపల్ ఆఫీస్ రోడ్ లో నిర్వాహకులు ఏండ్లూరి కాంతారావు ఆహ్వానం మేరకు వెంకట సాయి మల్టీ సర్వీసెస్ నూతన షాప్‌ను ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు గురువారం ప్రారంభించారు.తొలుత నిర్వాహకులు ఇంటూరి నాగేశ్వరరావుకి ఘన స్వాగతం పలికారు. ఎంఎల్ఎ ఎండ్లూరి కాంత ారావు శుభాకాంక్షలు తెలియజేసి, వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రాయపాటి శ్రీని వాసరావు, చదలవాడ కొండయ్య, గోచిపాతల మోషే, బద్దిపూడి శిఖామణి, ఇతర నేతలు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :స్థానిక పిహెచ్‌సిలో జాతీయ ఆరోగ్య కార్యక్రమం ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ పథకం కింద గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. .వైద్యాధికారి డాక్టర్ మారుతీరావు 25 మంది గర్భిణులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

సదస్సును జయప్రదం చేయండి..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సదస్సును జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మ య్య పిలుపునిచ్చారు.సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా మహాసభల ఆహ్వాన సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మికుల సమస్యలపై నేడు ఉదయం 10 గంటలకు సెంటర్, సినిమా హాలు వద్ద భూమి -ఉపాధి -వ్యవసాయ కార్మికుల స్థితిగతులు అనే అంశం జిల్లా స్థాయి సదస్సు జరుగుతుందని ఈపూరు లక్ష్మయ్య తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి. వెంక టేశ్వర్లు, సిపిఎం ం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా నాయకులు హాజరవుతారన్నారు. మండల కమిటీ సభ్యులు మోచర్ల రాధయ్య పాల్గొన్నారు. ఈ నెల 10న సాయంత్రం నెల్లూరులోని డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞానం కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ విధానా లు -కార్మిక వర్గం- కర్తవ్యం అనే అంశంపై జరిగే సదస్సును జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా తెలిపారు.

నెల్లూరు :సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు నగరంలో జరుగుతున్న సందర్భంగా 10వ తేది, రేపు సాయంత్రం నాలుగు గంటలకు డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞానం కేంద్రం నందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలు కార్మిక వర్గం కర్తవ్యం అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ తెలిపారు. ప్రధాన వక్తలుగా సిఐటియు కేంద్ర కమిటీ సభ్యులు నరేంద్ర సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగ రావు హాజరు కానున్నట్లు తెలిపారు.

తోటపల్లిగూడూరులో..

కిశోర బాలికల వికాసంపై అవగాహన

ప్రజాశక్తి - లింగసముద్రం : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో కిషోరి వికాసం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బాల హక్కుల కమిషన్ సభ్యులు బి.పద్మావతి పాల్గొన్నారు. ఆమెమాట్లాడుతూ కిషోర్ బాలికలలో పోషణ,నాణ్యత మైన విద్య,మానవ అక్రమ రవాణా,బాల్యవివాహాలు అరి కట్టాలన్నారు. సిడిపిఓ అరుణ ఎంపీడీవో పట్టా శ్రీనివాసులు ఎంఈఓ శివకు మార్ ఏపీఎం సింహాద్రి, సూపర్వైజర్ రాధా ,లింగసముద్రం మండల టీచర్స్ ఎమ్మెస్ కేస్ ఏఎన్ఎం వెల్ఫేర్ అసిస్టెంట్ అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషన్ సభ్యులు పద్మావతి

నెల్లూరు :ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కిశోరి వికాసం మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఈ శిక్షణ కార్యక్రమానికి మహిళా ప్రాంగణంలో చేపట్టారు. ముఖ్యఅతిధులుగా ఏపి మహిళా కమిషన్ సభ్యురాలు ఎస్‌కె. రుకయాబేగం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి వి.సుజాత , ఐసిడిఎస్ సిడిపిఒ కె. లక్ష్మిదేవి, ఎం.ఈ.ఒ లు మురళీదర్ , తిరుపాల్, జిల్లా బాలల సంరక్షణ అధికారి బి. సురేష్ లు పాల్గొని ప్రసం గించారు. ఒక్క రోజు శిక్షణా కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎంఎస్‌కెలు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌లో తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు :నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లను ప్రతిరోజు సంబంధిత నోడల్ అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు. స్థానిక ఇందిరా భవన్ రోడ్డు లోని అన్న క్యాంటీన్ ను కమిషనర్ గురువారం తనిఖీ చేశారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు,హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, రెవిన్యూ, ఇంజనీరింగ్,ప్లానింగ్ సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

నెల్లూరు :రూరల్ నియోజకవర్గ పరిధిలోని మద్రాస్ బస్టాండ్, కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ ను టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పరిశీలించారు. గురువారం అన్నా క్యాంటిన్ల పరిశీలిన అంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈఈ. శేషగిరిరావు, క్లస్టర్ ఇంచార్జీ జలదంకి సుధాకర్, టిడిపి నాయకులు శివ కుమార్ ఉన్నారు.

13న 'నా మంచి మాట శతకం' ఆవిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు : గణపతి వెంకట శేషగిరిరావు రచించిన నీతి శతకంఏ నా మంచి మాటలి ఈనెల 13న మధ్యాహ్నం మూడు గంటలకు కందుకూరు శ్రీ జనార్ధన స్వామి టెంపుల్ పాత కళ్యాణ మండపంలో ఆవిష్కరించనున్నట్లు శ్రీ అన్నమయ్య సంగీత సాహిత్య వేదిక అధ్యక్షులు ఇనకొల్లు మస్తానయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నవ్యాంధ్ర రచయితల సంస్థ గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ చేతుల మీదుగా ఆవిష్కరణ జరుగుతుంది.శతకమును దండోరా దాస్ సమీక్ష చేస్తారన్నారు.

నోటిఫికేషన్ వాయిదా

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు డివిజన్ పరిధిలో హేతుబద్ధీకరణ ద్వారా నూతనంగా ఏర్పడిన చౌక ధరల దుకాణాలకు వివిధ కారణాలతో ఖాళీ ఏర్పడిన చౌక ధరల దుకాణ ములకు శాశ్వత ప్రాతిపదికన డీలర్లను నియ మించుటకు గాను విడుదలచేసిన నోటిఫికేషన్ వాయిదా వేస్తున్నట్లు సబ్‌కలెక్టర్ టి శ్రీపూజ తెలిపారు. ఆర్.సి. నెం. 724 / 2024 తేది: 31.12.2024 న నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు.

పలువురికి నేత్ర పరీక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు :సేవా జ్యోతి లెప్రసీ కాలనీలో జిల్లా వైద్య శాఖ అధికారి ని డాక్టర్ వి సుజాత ఆదేశానుసారము కుష్టు వ్యాధిగ్రస్తులకు కంటి పరీక్షలు నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో కుష్టు నివారణ ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ ఖాదరవల్లి వ్యాధిగ్రస్తులకు అనేక సూచనలు చేశాడు వ్యాధిగ్రస్తులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సవివరంగా వివరించారు. ఇందులో డిస్ట్రిక్ట్ న్యూ ప్లేస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేంద్రబాబు పేషెంట్లు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.

హామీలను అమలు చేయాలి : ఎస్ఎఫ్ఐ

నెల్లూరు : అధికారంలోకి రాకముందు ఒక మాట వచ్చిన తర్వాత ఒక మాట సరికాదని విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయలేనటువంటి ఈ ప్రభుత్వం హామీలు ఇవ్వడం ఎందుకని ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా కమిటీ తరఫున ఆ సంగం జిల్లా అధ్యక్షులు వెన్ను నరేంద్ర డిమాండ్‌చేశారు. ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.

ప్లాస్టిక్ వ్యర్థాలను వేయొద్దు

ప్రజాశక్తి-నెల్లూరు :బ్లాక్ బోర్డ్ మిత్రమండలి, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ (పి.ఎం.పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక శెట్టిగుంట రోడ్డులోని వైవిఎం హైస్కూల్ ఆవరణం నందు గురువారం, భోగిమంట-పవిత్ర హోమం భోగిలో ప్లాస్టిక్ వ్యర్థాలు వేసినందువల్ల వచ్చే అనర్థాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ ఊపిరితిత్తుల వైద్యులు డాక్టర్ సి.ప్రేమ్ దీప్ పాల్గొని అవగాహన కల్పించారు. వైవిఎం హైస్కూల్ హెచ్‌ఎం తిరుమల రాజు, పి. హెచ్.పి జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-నెల్లూరు :'విజయదీపిక-స్టడీ మెటీరియల్' రూపొందించిన ఉపాధ్యాయులను గురువారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం నందు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ సన్మానించారు.చైర్ పర్సన్ మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం మార్చి లో జరగబోవు 10 పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించేందుకు పాఠ్యాం శములలోని ముఖ్య ప్రశ్నలను, మాదిరి ప్రశ్నపత్రాలను రూపొందించి "విజయదీపిక - స్టడీ మెటీరియల్" (ఇంగ్లిష్ మరియు తెలుగు మీడియం) లలో జిల్లా ప్రజా పరిషత్ ద్వారా విద్యార్థులకు అందజేస్తున్నట్లు తెలిపారు.

సంక్షోభంలో సంక్షేమ హాస్టళ్లు

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలోని సంక్షేమ హాస్టల్స్ సంక్షోభంలో ఉన్నాయని, వాటిని ప్రభుత్వం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. గురువారం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఆర్‌డిఒకు వినతి పత్రం అందజేశారు. దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ సంక్షేమ హాస్పటల్స్‌పై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్పందించిన తీరు మంచి విధానమని తెలిపారు.

క్రీడాకారిణికి పురస్కారం

నెల్లూరు :అంతరాష్ట్రీయ పారా అథ్లెటిక్స్ పోటీల్లో విజేతగా నిలిచిన తనకు రూ.లక్ష నగదు పురస్కారం అందించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పారా అథ్లెటిక్ అంతర్జాతీయ క్రీడాకారిణి భవాని అన్నారు. గురువారం నగరంలోని ఎసి సుబ్బారెడ్డి స్టేడియం క్రీడాప్రాధికార సంస్థ కార్యాల యంలో జిల్లా క్రీడల అధికారి యతిరాజ్‌తో కలిసి ఆమె పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. క్రీడాకారిణి భవాని మాట్లాడుతూ తన ప్రతిభను గుర్తించి శాప్ చైర్మన్ రవినా యుడు ఎన్ఆర్ఐ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దష్టికి తీసుకెళ్లి తనకు రూ.లక్ష నగదు పురస్కారాన్ని అందించారని చెప్పారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్, శాప్ చైర్మన్ రవి నాయుడు, జిల్లా క్రీడల అధికారి యతిరాజ్‌కు ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

చెట్లను నరకడం సరికాదు..

ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్ :గుడ్లూరు మండలంలోని రాళ్లపాడు గ్రామంలో చెట్లని నరికిన వారిపై చర్యలు అనే ప్రజాశక్తి కథనంపై పోలీసులు స్పందించారు. గత 30 ఏళ్ల కిందట దళితులు వారు కొంత గవర్నమెంట్ భూమిలో గుడిని ఏర్పాటు చేసుకున్నారు. అప్పటి నుంచి పూజలు నిర్వహించుకుంటూ రాళ్లపాడు గ్రామానికి చెందిన దళితులు ఉంటున్నారు. ఆ చెట్లను అదే గ్రామానికి చెందిన ఓ రైతు నరికెటం వల్ల గ్రామస్తులు గుడ్లూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై వై వెంకట్రావు చొరవతో వారిని పిలిపించి ఇరుపక్షాల వారికి వృక్షాల ఆవశ్యకతను వివరించారు. ఫ్రెండ్లీ పోలీస్‌గా వ్యవహ రించారు. దీంతో గ్రామస్తులు గుడ్లూరు సిఐ మంగారావు, ఎస్ఐ వై వెంకట్రావు కి ధన్యవాదాలు తెలిపారు.

వైభవంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

తోటపల్లి గూడూరులో..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు మండలంలోని సౌత్ ఆములూరు ప్రాథమికోన్నత పాఠ శాలలో గురువారం ముందస్తు సం క్రాంతి సంబరాలు ఎంతో వైభ వంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల వి ద్యాశాఖ అధికారి ఎస్. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాలలో అన్ని కార్యక్రమాలు చ క్కగా నిర్వహి స్తారని పాఠశాల ఉపా ధ్యాయులను అభినందించారు. సంక్రాంతి సంబరాలకు విచ్చేసిన త ల్లిదండ్రులను ఉద్దే శించి మాట్లాడు తూ పాఠశాలను భవిష్యత్తులో ఉ న్నత పాఠశాలగా మార్చుకునేందుకు ప్రతి ఒక్కరూ కషి చే యాలని కోరారు.పం చాయతీ సెక్రటరీ సి.హె చ్ విజయ దుర్గ, పాఠశాల చైర్మన్ ఆర్. సువా ర్త, వి. గి రిజకుమారి, ఉపాధ్యాయు లు కె. వసంతలక్ష్మి, కె. వి ద్యుల్లత, బి. కష్ణవేణి, యస్. డి ఖాదర్ బా షా, సచివా లయ సిబ్బంది బి. సునీ జ, పాఠశాల కమీటీ సభ్యులు గ్రా మస్థులు, పిల్లల తల్లిదండ్రులు పా ల్గొన్నారు.

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్

బుజబుజ నెల్లూరులోని శేషు స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు వైభవంగా జరిగాయి.వివిధ జానపద కళారూ పాలు తో పూర్వ వైభవం తెచ్చారు. అందమైన రంగవల్లులు, భోగిమంటలు, బొమ్మలకొలువు, చిన్నారులకు భోగిపళ్ళ పోయడం, వంటి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ శేషు సార్ మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిం చుకోవాల న్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

ఒవెల్ ఐసిఒ పాఠశాలలో.. నగరంలోని అన్నమయ్య సర్కిల్ వద్ద గల ఓవెల్ ఐసిఒ పాఠశాలలో బుధవారం సంక్రాంతి సంబరాలు కోలాహారంగా జరిగాయి. విద్యార్థులుసాంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. కాలుష్య రహిత భోగి మంటలతో వేడుకలకు స్వాగతం పలికారు. పాఠశాలల డైరెక్టర్ ఆర్.వేణు, ప్రిన్సిపాల్ యు. రమణయ్యలు పండుగల విశిష్టతను వివరించారు. సిఇఒ ఆర్. ప్రమీల జిఎం. ఇంకా మహ దేవయ్య ఈ.డి.బాలు ఏటీఎం కిషోర్, ఎగ్జిక్యూటివ్ ఇన్‌ఛార్జి రహమతున్నిసా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీ నేతాజీ ఎంఎస్ఆర్ స్కూల్లో.. శ్రీ నేతాజీ ఎంఎస్ఆర్ పైలెట్ హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు నేతాజీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు భోగిమంటలు వేశారు. రంగవల్లులు, కోలాటాలు, జానపద కళాకారుల కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నేతాజీ సుబ్బారెడ్డి నేతాజీ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షురాలు వేదవతి సుబ్బారెడ్డి పాఠశాల సీనియర్ డైరెక్టర్ నరేంద్ర రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ సుబ్రామ్, డాక్టర్ అలేఖ్య పాఠశాల హెడ్మాస్టర్, నరసింహారావు ప్రిన్సిపాల్ సుధా పై స్ ప్రిన్సిపాల్ కె. స్పందన ఉన్నారు.

అవెన్యూస్ సీనియర్ సెకండరీ పాఠశాలలో..

నగరంలోని బ్రహ్మానందంపురంలో ఉన్న అవెన్యూస్ సీనియర్ సెకండరీ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ముఖ్య అతిథులుగా పాఠశాల డీన్ కళా కష్ణస్వామి చైర్మన్ బాబు నాయుడు కరస్పాండెంట్ పెనుబల్లి కష్ణ చైతన్య ప్రధానోపాధ్యాయులు డాక్టర్ శ్రీ శ్వేతా సంధ్య వైస్ ప్రిన్సిపాల్ సురేష్ బాబు పాల్గొన్నారు.

సిద్ధార్థ పాఠశాలలో..

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు, ఓగూరు సిద్ధార్థ ఉన్నత పాఠశాలలలో పాఠశాల కరస్పాండెంట్ జి రామారావు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని విద్యా ర్థులు సిబ్బంది కలిసి సంక్రాంతి సంబరాలను ఘ నంగా జరుపుకున్నారు. విద్యార్థినులు రంగ వల్లులను చక్కగా తీర్చిదిద్దారు. విద్యార్థులు ఉపాధ్యా యులు ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్ అందరూ కలిసి భోగి మంటలు వేసి తమ హర్షం వ్యక్తం చేశారు. రస్పాండెంట్ జి రామారావు మాట్లాడారు. ఓగూరు పాఠశాల ఇన్‌ఛార్జి ప్రసాద్ ప్రధానోపాధ్యాయులు హరిబాబు, బాబురావు ఉన్నారు.

నాగార్జున పబ్లిక్ స్కూల్లో ..

పట్టణంలోని నాగార్జున పబ్లిక్ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు, పాధ్యాయులు ,సిబ్బంది కలిసి సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినులు రంగవల్లులను తీర్చిదిద్దారు.కరస్పాండెంట్ షాలిని రెడ్డి మాట్లాడారు. మర్రెడ్డి, బాల బ్రహ్మం, శ్రీనివాసులు, విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు అందరూ పాల్గొన్నారు.

'టిఆర్ఆర్'లో..కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు గురు వారం నిర్వహించారు. భోగిమంటలతో ఈ సంక్రాంతి సంబరాలు ప్రారంభించబడ్డాయి. విద్యా ర్థులు స్వయంగా వండిన అనేక రకాలైన పిండివంటలను ప్రదర్శనలో ఉంచారు. ముగ్గుల పోటీలో భాగంగా విద్యార్థులు వేసిన ముగ్గులు చూపరులను కనుల పండుగగా ఆకట్టుకున్నాయి. బహుమతులు అందజేశారు. .కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్ ఈ సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేయడమే కాక బహుమతులు అందజేశారు. అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

కందుకూరులో..

లింగసముద్రంలో..

ప్రజాశక్తి - లింగసముద్రం : లింగసముద్రంలోని కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. గురువారం పాఠశాల ఆవరణంలో విద్యార్థులు ముగ్గులు వేసి,గాలిపటాలను ఎగరవేశారు. పాఠశాల ఆవరణంలో భోగిమంటకు కర్రలుకంపతో ఏర్పాటు చేశారు.బాల హక్కుల కమీషన్ సభ్యులు బి పద్మావతి భోగి మంటకు నిప్పు అంటించారు.విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి కమిషన్ సభ్యులు నత్యాలు చేశారు. విద్యార్థులు వేసిన ముగ్గులను పరిశీలించి అభినందించారు. పాఠశాల ఆవరణంలో రూ. 1,70,000 తో 1997-2002 బ్యాచ్ పూర్వ విద్యార్థులు నిర్మిస్తున్న షెడ్డును పరిశీలించి పూర్వ విద్యార్థులను అభినందించారు. పాఠశాలలో జరుగుతున్న అంశాలను ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు ఆమెకు వివరించారు. ఎంపిడిఒ కట్ట శ్రీనివాసులు, ఎంఈఓ శివకుమార్, ఏపిఎం సింహాద్రి ఉన్నారు.

నెల్లూరు :కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థినిలకు రంగవల్లుల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కె. సునీత మరియు 20 వ డివిజన్ కార్పొరేటర్ చేజర్ల మహేష్ బాబు విచ్చేసి 4,5 తరగతుల బాలికలు వేసిన రంగవల్లులను పరిశీలించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు హరీష్,కిరణ్, సోమేశ్వర రావు మరియు స్థానిక నాయకులు డేవిడ్, శీనయ్య తదితరులు పాల్గొన్నారు

నెల్లూరులో..

నెల్లూరు నేతాజీ ఎంఎస్ఆర్ స్కూల్ల...

నెల్లూరులోని ఒవెల్ పాఠశాలలో..

చికెన్ వేస్ట్ వాహనాలకు ప్రవేశం లేదు..

ప్రజాశక్తి-కోవూరు: కోవూరు పోలీస్ శాఖ సర్కిల్ పరిధిలోని కోవూరు, ఇందుకూరుపేట మండలాల్లో చేపల గుంటలకు చికెన్ వేస్ట్ రవాణా వాహనాలకు పూర్తిగా నిషేధం విధించడం జరిగిందని, ఎవరైనా దీనిని అతిక్రమిస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కోవూరు సిఐ సుధాకర్‌రెడ్డి అన్నారు. కోవూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో గురువారం ఆయన మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సమావేశ ముందే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కోవూరు నియోజకవర్గంలో ఎక్కడా కూడా చేపలగుంటలకు చికెన్ వేస్ట్ వాడకూడదని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఎక్కడైనా ఈ చికెన్ వేస్ట్ వాహనాలు కనబడితే కోవూరు పోలీస్‌స్టేషన్ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ పాల్గొన్నారు.

వేసవి నీటి ఎద్దడిపై జాగ్రత్తలు

ప్రజాశక్తి-కోవూరు: రానున్న వేసవి కాలంలో మండలంలో ఏ గ్రామంలో కూడా మంచినీటి ఎద్దడి తలెత్తకుండా సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి తెలిపారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు కూడా ప్రస్తుతం ఈ సంక్రాంతి పర్వదినాల సందర్భంగా ఆలయాల ప్రాంతంలో పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

మాతా శిశు మరణాలు లేకుండా చూడాలి

ప్రజాశక్తి-కావలి: ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ పథకం కింద డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ సహకారంతో కావలి రాజీవ్ నగర్ పి.హెచ్. సి ఆధ్వర్యంలో గురువారం గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మీ గర్భిణులకు, బాలింతలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ గర్భిణులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, మాతృమరణాలు, శిశుమరణాలు లేకుండా చూడడం ఈపథకం ఉద్దేశమన్నారు. గర్భిణులకు అనేక వైద్య సలహాలు ఇచ్చారు. సిజనల్ వ్యాధులపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో సునీత, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో ఫుడ్ ఫెస్ట్

ప్రజాశక్తి-కావలి: జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాల సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు గురువారం కళాశాల ప్రాంగణంలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులందరూ తమ నైపుణ్యాన్ని కనబరిచి వివిధ రకాల వంటలను చూపరులను ఆకట్టుకునే విధంగా ప్రదర్శించి తయారు చేయు విధానం, పోషక విలువలను వివరించారు. జవహర్ భారతి నర్సింగ్ కళాశాల డైటీషియన్, న్యూట్రిషనిస్ట్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలను ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులను విశ్వోదయ రెక్టర్ శ్రీ.డి.విజయ కుమార్ రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.పి. సుబ్రహ్మణ్యం నాయుడు, డా.ఆర్. మాల్యాద్రి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇద్దరు విద్యార్థులను చదివించేందుకు దత్తత

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో గురువారం ఆ సంస్థ సంరక్షణ లో ఉన్న పిల్లలకు నిత్యావసర వస్తువులు, బియ్యం వితరణ

చేయడం జరిగింది.కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వచ్చిన పార్వతి పద్మావతి, జిల్లాలోని ప్రతినిధులు పాల్గొన్నారు. వేదవ్యాస్ పాల్గొని,సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు నిత్యావసర వస్తువులు బియ్యం వితరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వచ్చిన పార్వతి మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ ద్వారా చేస్తున్న సేవలను గుర్తించి తాము కూడా ఈ సంస్థ ద్వారా మధుబాబు, మంజుల అనే ఇద్దరు పిల్లల్ని ఉన్నత చదువులు చదివించేం దుకు దత్తత తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ ఇద్దరి పిల్లలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను తాను ఇ నెల నుంచి తన కుమారుడు వేదవ్యాస్ అందిస్తున్నట్లు తెలిపారు.ఆ పిల్లలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

సంక్షేమ హాస్టల్స్‌ను కాపాడండి

ప్రజాశక్తి-కావలి: సంక్షేమ హాస్టల్ సంక్షోభంలో ఉన్నాయని, వాటిని కాపాడాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. గురువారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ఆర్డీఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్స్‌పై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్పందించిన తీరు మంచి పరిణామని తెలిపారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి

ప్రజాశక్తి-కావలి: అతి తక్కువ ఫీజుతో మెరుగైన వైద్య సేవలు అందించి,ప్రజల మన్ననలు పొందాలని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. గురువారం ఆయన కావలి పట్టణం ముసునూరు అవుట్ నగర్ లో నూతనంగా ప్రారంభించిన మనీష డెంటల్ హాస్పిటల్ ను ప్రారంభించారు. అన్ని వసతులు కల్పించి, అనుభవజ్ఞుల వైద్యుల ఆధ్వర్యంలో సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుత్తికొండ కిషోర్ బాబు, పోతుగంటి అలేఖ్య, తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు అందజేత

ప్రజాశక్తి-కావలి: అనారోగ్యంతో బాధపడుతూ వివిధ హాస్పిటల్ లో చికిత్స పొందిన 10 మంది లబ్ధిదారులకు సంబంధించిన రూ.9,88,831 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గురువారం కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురువారం

అందజేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, 2 వ పట్టణ సి. ఐ. గిరిబాబు,తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు జగన్ అండ

ప్రజాశక్తి-ఉదయగిరి: వైసిపి కుటుంబ సభ్యులు జిల్లా ఉదయగిరి అధ్యక్ష పదవిలో అవసరం లేదని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారని ఎంపిపి మూలే పద్మజా వినయ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ తాడేపల్లిలో వైఎస్ కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశామని తెలిపారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి: డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనం, పదవ తరగతి విద్యార్థుల 100 రోజుల యాక్షన్ ప్లాన్ ను మండల విద్యాశాఖ అధికారి తోట శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంగళరావు నగర్ పాఠశాలను ఆయన సందర్శన చేసి పదవ తరగతి విద్యార్థులు సంక్రాంతి సెలవులు అయిన పండుగ మూడురోజులు తప్ప ప్రతిరోజు తప్పనిసరిగా పాఠశాలకు హాజరు కావాలని ఉపాధ్యాయులు సైతం ప్రణాళిక బద్ధంగా హాజరుకావాలని తెలిపారు.

సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, ఇతర కార్పొరేషన్ ద్వారా ఆర్థికంగా వెనకబడిన వారికి జీవనోపాధి కల్పించే నిమిత్తం సబ్సిడీ రుణాలు అందిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసేవారు వారి దరఖాస్తులను ఏపీఓబీఎంఎంఎస్ లో ఈనెల 16వ తేదీ లోపల ఆన్లైన్ చేయవలెను. దరఖాస్తుదారుడు కుల సర్టిఫికెట్, పుట్టిన తేదీ, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంక్ పాస్‌పుస్తకం, సెల్ ఫోన్ నెంబర్ తీసుకుని ఆన్ లైన్ సెంటర్స్ లో గాని, సమీప సచివాలయాల్లో గాని దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఉష్ణోగ్రత లోపం వల్లే ముందస్తు వెన్నులు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: వరి సీజన్ ఉష్ణోగ్రత సరిగా లేకపోవడం వల్ల ముందుగా వెన్నులు తీస్తున్నాయని వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త సి.హెచ్. లక్ష్మీ తెలిపారు. మండలంలోని కాలయాగారిల్లి, పెనుబల్లి గ్రామాలలో గురువారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ తక్కువ కాలపరిమితి రకాలైన కేఎన్ఎం 16 38, ఆర్ఎన్ఆర్ 150 48 రకాల వరి ముందుగా వెన్నులు తీయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మెవ్వవి లత, కోవూరు ఏడిఏ సుజాత, ఎం సురేందర్ రెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

దర్జాగా ప్రభుత్వ భూములు కబ్జా..!

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో అక్రమార్కులు ప్రభుత్వ భూములు దర్జాగా కబ్జా చేస్తున్నారు.బుచ్చిరెడ్డిపాలెం మండలం, దామర మడుగు పంచాయితీలోని జాతీయ ముంబై రహదారి నుంచి పాటూరుకు పోవు దారిలో దాదాపు 10 లక్షల రూపాయలు విలువచేసే ఇరిగేషన్ కాలువ పక్కన ఉన్న సుమారు 16 అంకణాల ప్రభుత్వ ఖాళీ స్థలంపై ఓ వ్యక్తి కన్ను పడింది. ఆ స్థలంలో భారీగా రేకుల షెడ్డు ను నిర్మించి సీసీ కెమెరాలను సైతం అమర్చారు. ఈ విషయంపై దామర

కబ్జాకు గురైన భూమి

మడుగు వీఆర్వో సునీతను వివరణ కోరగా ఆ స్థలం ఇరిగేషన్, ఆర్ అండ్ బి శాఖల పరిధిలోకి వస్తుందని తెలిపారు. కోవూరు సదరన్ ఛానల్ ఏఈఈ శ్రీనివాసులని వివరణ కోరగా ఆ స్థలం కొంతమేర ఆక్రమణలో ఉందని తెలిపారు. ఆర్ అండ్ బి అధికారులు అందుబా టులోకి రాకపోవడం గమనార్హం. దీంతోపాటు ముంబాయి జాతీయ రహదారి బుచ్చిరెడ్డిపాలెం నుంచి కనిగిరి రిజర్వాయర్ వరకు రోడ్డుకు ఇరువైపులా భారీ ఎత్తున పలువురు శివాయి స్థలాలను ఆక్రమించి ఆయా స్థలాలలో చిన్న చిన్న షెడ్లను ఏర్పాటు చేసి దర్జాగా వాటిని అధిక ధరలకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు మాత్రం తమకు ఏమి పట్టీపట్టనట్టు ఆ స్థలాలు వారి శాఖల పరిధిలో లేనట్లు వ్యవహరిం చడంతో మరికొందరు ప్రభుత్వ స్థలాలపై కన్నేస్తున్నారు. ఇకనైనా అధికారులు సత్వరం స్పందించి అక్రమణదారుల బారి నుంచి ప్రభుత్వ స్థలాలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: నందమూరి బసవ రామ తారకం మెమోరియల్ కమిటీ ఆధ్వర్యంలో 38వ క్రికెట్ టోర్నమెంట్ మండలంలోని పల్లిపాడు గ్రామంలో గురువారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఒకటో డివిజన్ కార్పొరేటర్ జాన నాగరాజు వచ్చేసి టోర్నమెంట్ను ప్రారంభించారు. అనంతరం టాస్ వేసి ప్లేయర్స్ ను పరిచయం చేసుకున్నారు. స్పోర్టివ్ స్పిరిట్ తో ఆడాలని క్రీడాకారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 38 సంవత్సరాలనుంచి నిర్విరామంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న జాన గిరిబాబును ఆయన ప్రశంసించారు. ఆయన అభిమాన నటుడైన నందమూరి తారక రామారావు మీద మక్కువతో ఆయన సతీమణి పేరు మీద బసవరామతారకం మెమోరియల్ కమిటీ ఏర్పాటు చేసి ఎన్నో వేయాప్యాసలతో గిరిబాబు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీ యమన్నారు. అనంతరం బసవ రాము తారకం మెమోరియల్ కమిటీ చైర్మన్ జానగిరి బాబు మాట్లాడుతూ ఎన్టీఆర్

మొదటిసారి ముఖ్యమంత్రి అయ్యి ప్రమాణ స్వీకారం జనవరి 9 తేదీన సందర్భంగా ఏదో ఒకటి చేయాలనే ఉద్దేశంతో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగిందన్నారు. యువత చెడు వ్యసనాల వైపు మరల కుండా క్రీడలపై దష్టి సారించాలన్నారు. టోర్నమెంట్ నిర్వహించేందుకు తనకు అండగా ఉన్న ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మాజీ ఎంపిటీసీ మునగాల రంగారావు. ఒకటో డివిజన్ టిడిపి నాయకులు కోవూరు మధు. కమిటీ సభ్యులు మరియు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

పలుచోట్ల పొలం పిలుస్తోంది..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: – జిల్లా వనరుల కేంద్రం నెల్లూరు వారి ఆధ్వర్యంలో మహిమలూరు గ్రామంలో జరుగుతున్న పొలంబడి క్షేత్ర సందర్శన, కరటంపాడు , వెన్నవాడ, బోయిల చిరువెళ్ల, గ్రామాలలో వరి పైర క్షేత్ర సందర్శన నిర్వహించడం జరిగింది. పొలంబడి కార్యక్రమంలో రైతులు సందేహాలను నివృత్తి చేయడం. వరి పైరుని సందర్శించి ఎరువుల యాజమాన్యం సస్యరక్షణ, నీటి యాజమాన్యం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త పి. మధుసూధన రావు , వరి సాగులో ముందస్తుగా నాటినందు వల్ల వెన్ను తీయడం జరుగుతుందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరంలేదని, మంచి దిగుబడులు పొందవచ్చునని తెలియజేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఏడిఏ దేవసేనమ్మ, మండల వ్యవసాయ అధికారి కే కిషోర్ బాబు , ఎంపీఈఓ షేక్ నవాజ్, వి ఏ ఏ లు , షేక్ ఎజ్దానీ, దీప , శ్రావణి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- ఉలవపాడు: మండల పరిధిలోని చాగల్లు గ్రామంలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరి సాగు చేస్తున్నపంట పొలాలను వ్యవసాయ అధికారి తిరుమల జ్యోతి, నెల్లూరు వ్యవసాయ సహాయ సంచారకులు ఎస్ తిరుమలగిరి పాల్గొని పరిశీలించారు.

ప్రజాశక్తి-విడవలూరు: మండల పరిధిలోని

మాట్లాడుతున్న వ్యవసాయాధికారి

దంపూరు, వావిళ్లగ్రామాలలో గురువారం వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య మాట్లాడుతూ వరిలో ఎలుకలు నివారణకు బోయోడమెలిన్ వాడటం వలన ఎలుకలను నివారించవచ్చని రైతులకు ఆ మందును ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-అనంతసాగరం: మండల కేంద్రంలోని వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంభరాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా విద్యార్థులకు ముగ్గులు పోటీలు నిర్వహించి, భోగిమంటలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.విద్యార్థులకు భోగిపళ్ళ వేసే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ముగ్గుల పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల కరెస్పాండంట్ ఎస్కె . ఖాదర్ వలి బహుమతులను అందజేశారు.

శాంతినికేతన్‌లో: మండల కేంద్రంలోని శాంతినికేతన్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి భోగి మంటలు వేశారు.విద్యార్థులు ఎంతో అందంగా ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టారు. విద్యార్థులు వేసిన విచిత్ర వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ఈసీఈ డిపార్ట్మెంట్, ఎన్ ఎస్ ఎస్ సంయుక్తంగా ముందస్తు సంక్రాంతి సంబరాలను కోలాహలంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో హిందూ సంప్రదాయ, తెలుగు రాష్ట్రాల

బిట్రగుంటలో

సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించినట్లు తెలిపారు. భోగిమంట చుట్టూరు కోలాటాల కొలహలంతో సందడి చేశారు. కార్యక్రమంలో ఈసీఈ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి వి సునీల్ రెడ్డి, ఏవో ఆర్ వి రమణారెడ్డి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ లో ఎస్, ఆర్ ,కె ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీ హరి బాబు , అక్క రాజు వారి కండ్రిగ గ్రామంలో ఉన్న ఎం,కే,ఎస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పాఠశాల కరస్పాండెంట్ సాధనాల మనోహర్ నాయుడు ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఆయా పాఠశాల ఘనంగా గురువారం నిర్వహించారు.

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణంలో వెంగళరావు నగర్‌లోని క్రాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో గురువారం సంక్రాంతి సంబ రాలను పాఠశాల కరస్పాండెంట్ మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ల శ్రీనివాస్ కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరిం చుకుని పాఠశాల నందువిద్యార్థిని విద్యార్థులు తెలుగు సంప్రదాయా లను ఇనుమడింపజేసేలా రంగ వల్లులను వేసి , గాలిపటాలను ఎగురవేశారు. పాఠశాల కరస్పాండెం ట్ మాజీ మున్సిపల్ చైర్మన్, నగళ్ల శ్రీనివాస్ కిరణ్ మాట్లాడారు.

ప్రజాశక్తి-విడవలూరు: మండల పరిధిలోని వావిళ్ల గ్రామంలోని జెడ్‌పి హైస్కూల్లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ప్రధానోపాధ్యాయులు చెంచురామయ్య ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సంప్రదాయబద్ధమైన సంక్రాంతి పండుగ విద్యార్థిని విద్యార్థులు రంగుల ముగ్గులతో భోగిమంటలతో ప్రత్యేక వేషధారణతో కనువిందు చేశారన్నారు.

శ్రీనిధి బకాయిలను త్వరగా రికవరీ చేయండి

ప్రజాశక్తి-దుత్తలూరు : మండలంలోని శ్రీనిధి పాత బకాయిలను త్వరగా రికవరీ చేయాలని ఉదయగిరి ఏరియా కోఆర్డినేటర్ టి ఆర్ డి డి రాజు పేర్కొన్నారు. ఇందులో భాగంగా గురువారం ఆయన ఆధ్వర్యంలో వెలుగు కార్యాలయంలో 6 మండలాల తెలుగు సిబ్బందికి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆరు మండలాల ఏపీఎంలను సీసీలను,శ్రీనిధి, ఉన్నతి,ఉమెన్ లెడ్ ఎంటర్ప్రైజెస్ డేటా, ఉల్లాస్, హెచ్.డి,ఎఫ్.పిఓలకు పలు అంశాలపై రివ్యూ నిర్వహించారు.

జోనల్ స్థాయి విజేత ఎస్ఆర్‌జె

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : విక్రమ సింహపురి యూనివర్సిటీ అంతర్ కళాశాలల జోనల్ స్థాయి క్రికెట్ పోటీల్లో ఆత్మకూరు ఎస్ఆర్ జె డిగ్రీ కళాశాల జట్టు విజేతగా నిలిచింది.గురువారం జరిగిన ఫైనల్ పోటీల్లో ఉదయగిరి ఎంఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల జట్టు, ఎస్ఆర్ జె డిగ్రీ కళాశాలల జట్లు తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్ చేసిన ఎంఆర్ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల జట్టు 12 ఓవర్లలో 84 పరుగులు చేయగా ఎస్ఆర్ జె కళాశాల జట్టు 10 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించి ఛాంపియన్ గా నిలిచింది. బహుమతి ప్రధాన కార్యక్రమానికి ఎస్ఆర్ జె కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ రఘురామ చంద్రమూర్తి విచ్చేసి



బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జీ వరకుమారి, పీడీ సిరిమామిళ్ల వెంకటేశ్వర్లు, యూనివర్సిటీ పరిశీలకులు ఏ ప్రవీణ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ టీ శ్రీనివాసులరెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పరికరాల కోసం రిజిస్ట్రేషన్

ప్రజాశక్తి-అనంతసాగరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ సంస్థసంయుక్త ప్రాంతీయ కేంద్రం ఆధ్వర్యంలో వికలాంగులకు అవసరమైన పరికరాల మంజూరుకు క్యాంప్ నిర్వహించారు.ఈ క్యాంపునకు మండలంలోని 50 మంది వికలాంగులు హాజరై తమకు అవసరమైన పరికరాలను పొందడానికి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు . కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో తమ సంస్థ ద్వారా దివ్యాంగులకు అవసరమైన పరికరాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని సంస్థ నిర్వాహకులు మల్లికార్జున ,రాకేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ఈ ఐడెంటిఫికేషన్ క్యాంప్

బాలికోన్నత పాఠశాలలో శుభదిన్ కా భోజన్

ప్రజాశక్తి-కోవూరు: కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గురువారం పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 700 మందిపైగా విద్యార్థుల ఒదరికీ గురువారం ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ రాణి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన శుభదిన్ కా భోజన్ పథకం సందర్భంగా అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లోని పెద్దలు, నాయకులు, వ్యాపారస్తులు ఎవరైనా వారి ఇంట్లో శుభకార్యాల సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమయాల్లో వారికి నచ్చింది ఏర్పాటు చేసే అవకాశం ప్రభుత్వాలు కల్పించే అవకాశం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

ఎంఎల్ఏకు సన్మానం

ప్రజాశక్తి-కావలి : శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్, ఎమ్మెల్యే తాడేపల్లిగూడెం నుంచి తిరుమల దర్శనానికి వెళుతూ బుధవారం రాత్రి కావలి జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా, వారిని కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అళహరి సుధాకర్ సాదరంగా ఆహ్వానించి వారికి శాలువా కప్పి సన్మానించారు. జనసేన నాయకులు సుధీర్, మస్తాన్, బాలు, సాదు శ్రీధర్, శ్రీను,అగస్టీన్, కళ్యాణ్, వినయ్ గార్లను వారికి పరిచయము చేసి, వారిని సాదరంగా సాగనంపారు.

కార్మిక సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై శుక్రవారం సాయంకాలం నాలుగు గంటలకు నెల్లూరులోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం లో జరిగే కార్మిక సదస్సును జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సదస్సుకి ఆల్ ఇండియా సిఐటియు నాయకులు కామ్రేడ్ నరేంద్ర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సిహెచ్ నర్సింగరావులు పాల్గొంటారు. ఈ సదస్సుకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

అభివృద్ధి బాటలో ఎపి

ప్రజాశక్తి-ఉదయగిరి: కేంద్రం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండు లక్షల కోట్ల నిధులు తెచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి దక్కుతుందని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్పీ మాజీ చైర్మన్ పి. చెంచల బాబు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి రాష్ట్రానికి అనేక పరిశ్రమలు రావడం విశాఖ రైల్వే జోన్ పోలవరానికి నిధులు రాజధాని నిధులు రాష్ట్రంలో అనేక పరిశ్రమ ఏర్పాటుకు ప్రధానమంత్రి శంకుస్థాపనలు చేయడం శుభ పరిణామం అన్నారు. రాబోవు మూడు సంవత్సరాల్లో అమరావతి దేశంలోనే ప్రఖ్యాత రాజధానిగా నిలవనుంది అలాగే రాష్ట్రం నుంచి చదువుకున్న యువకులు పక్క రాష్ట్రాలకు వలసలు పోకుండా మన రాష్ట్రంలోనే 20 లక్షల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పరిశ్రమలు లేక రాజధాని లేక రాష్ట్రం అన్ని రంగాలలో వెనుకబడిపోయిందని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగా గణనీయమైన అభివద్ధి సంస్థ ఇస్తుందని స్పష్టంగా తెలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి,, ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా ఫాతిమా జయంతి వేడుకలు...

ప్రజాశక్తి-ఉదయగిరి: జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల బిజ్జంపల్లి పాఠశాల లో భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా జెవివి జిల్లా ఉద్యమ నేతలు దస్తగిరి అహ్మద్, రామిరెడ్డి పలువురు ఆమె బాలికల విద్యకు చేసిన కృషిని వక్తలు కొనియాడారు. అనంత అవాజ్ కమిటీ జన్మదిన వేడుకలు సందర్భంగా నిర్వహించిన

నివాళులర్పిస్తున్న దృశ్యం

వైఎస్ రచన పోటీలకు అందజేసే బహుమతులను విద్యార్థుల విద్యార్థులకు అందజేశారు.ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ నాయబ్, గ్రామ సర్పంచ్ లక్కు రమణమ్మ ఎస్ ఎం సి చైర్మన్ అంకణ కవిత, కమిటీ సభ్యులు జమ్ముల వెంకటేశ్వర్లు, నాయబ్, మూలే నాగ సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నలంద స్కూల్స్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

ప్రజాశక్తి-కావలి: నలంద స్కూల్స్ స్పోర్ట్స్ మీట్ ను కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురువారం ప్రారంభించారు. విక్రమ సింహపురి యూనివర్సిటీ పీజి సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జాతీయ జెండాను,నలంద స్కూల్ క్రీడా జెండాను అయన ఆవిష్కరించారు. జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించారు.సరదాగావిద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడారు.

నేడు వైకుంఠ ఏకాదశి

ప్రజాశక్తి-కోవూరు: స్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం తెల్లవారు జామున స్వామివారి ద్వారదర్శన కార్యక్రమం ఉంటుందని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉ భయకర్తలుగా కోవూరుకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఆళ్ల కృష్ణారెడ్డి, వారి కుటుంబ సభ్యులు వ్యవహరిస్తు న్నారన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు పాల్గొని స్వామివారి కరుణాకటాక్షాలు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.వీరాంజనేయ స్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారి ద్వార దర్శన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహిస్తు న్నట్లు నాగరాజా చార్యులు తెలిపారు. నేడు ముక్కోటి ఏకాదశి

వరికుంటపాడు

మండల కేంద్రమైన వరికుంటపాడులో నూతనంగా నిర్మించినటువంటి శ్రీ పద్మావతి శ్రీ గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొలి ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయంలో తెల్లవారుజామున మూడు గంటల నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త పెండ్యాల సూర్యనా రాయణ, అమ్మాజీ దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చేటు వంటి భక్తులందరికీ ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్ల చేశారు.

పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం ఎం,పీ,డీఓ కార్యాలయం గురువారం అక్షర అభ్యాస కార్యక్రమం మండల ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా అక్షరాభ్యాసులకు పుస్తకాలను పంపిణీ చేశారు. సందర్భంగా ఎం,పీ,డీఓ సుబ్రహ్మ ణ్యం మాట్లాడుతూ బోగోలు మండలంలో మొత్తం 617 అక్షరాభ్యాస కేంద్రాలు నిర్వహిస్తున్నారని, అందులో అభ్యాసకులు 6170 మంది ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం నవీన్ విఏఓ విజయ, సిబ్బంది పాల్గొన్నారు.

నైపుణ్య పరీక్షలు

ప్రజాశక్తి-దగదర్తి

మండల పరిధిలోని కొత్తపల్లి కౌరగుంట పంచాయతీలో నైపుణ్య పరీక్షలను జిల్లా మత్స్యకార సహకార సంఘం ప్రెసిడెంట్ పోలిశెట్టి కావలి మత్స్యకార సంఘం సంచాలకులు ఎస్ శ్రీనివాసులు ఈ నైపుణ్య పరీక్షలకు సుమారు గ్రామం నుంచి 20 మంది హాజరైనట్లు వారు తెలిపారు. పరీక్షలు గెలుపొందిన వారిని బాలకృష్ణ నగర్ మత్స్యకార సహాయకార సంఘం సభ్యత్వాన్ని నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు

In the Court of the Hon'ble III Addl. District Judge : Nellore

E.P.No. 598 / 2023
O.S.No. 102 / 2018

Yanati Neerajamma - D.H.R / Plaintiff

Vs

1. **Vakati Venu Kumar Reddy** (Died)
2. **Vakati Krishnavenamma** (Died)
3. **Vakati Padmavathamma**
4. **Vakati Vijaya Sankar Reddy**

- J.D.Rs / Defendants

వేలం ప్రకటన

పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు జె.డి.ఆర్స్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే 31-01-2025 దిన ఉదయం 10.30 గంటల** నుండి **సాయంత్రం 5 గంటల** లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైనా వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

SCHEDULE

SPSR Nellore District Registration - Nellore Sub- Registration - Nellore Municipal Corporation - Vacant site of 42.68 Ankanams in Bit No.10 - Comprised in Survey No.372 and 375/B of Kondayapalem Village - Near Door No.26-1/1918, bounded by **East :** Canal, **South :** Passage, **West :** Road, and **North:** Vacant site in Bit No.II. with all its easementary rights.

DHR Value of **Rs.15,00,000/-**
Field Assistant Value of **Rs.42,00,000/-**
Market Value of **Rs.39,26,560/-**

ఎన్.శ్రీనివాసులు రెడ్డి, బి.ఎస్‌సి., బి.ఎల్.,
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In The Court Of The 1st Addl. Senior Civil Judge Court : Nellore

I.P.No. 74 / 2024

1. **Shaik Yasdani**
2. **Shaik Mansoor** - Petitoners

Vs

R1. A.Madhavi
R2. Balli Sugunamma
R3. M.Ankamma
R4. Roopa
R5. Suseelamma
R6. Sheela
R7. P.Lakshmamma
R8. G.Rajesh
R9. Fareeda
R10. Masthanamma
R11. Rahmatunnisa
R12. Pravalika
R13. Ratnam
R14. Syamala
R15. Venkata Lakshmi
R16. Vijayamma
R17. Kishtamma
R18. Mounika
R19. Jayamma
R20. TATA Capital - Respondents

జనరల్ నోటీసు

పై నెంబరున పిటిషనర్లును ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై కోర్టులో **I.P.No. 74 / 2024** దాఖలు చేసియున్నారు. సదరు **I.P.**లో మీకు నోటీసు నిమిత్తం **తే18-2-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
ఎస్.కె. అన్వర్, బి.ఎ., బి.ఎల్.,
పిటిషనర్స్ తరపు న్యాయవాది, నెల్లూరు.